ఈనాడు

# సౌమ్య స్వభావి... సాహస క్రీడల్లో ఉత్సాహి



కుటుంబ సభ్యులతో...

ఉన్నతాధికారులు సహజంగా తన కింది ఉద్యోగులను'నువ్వు' అని సంబోధించడం చూస్తుంటాం. కాని నాలుగో తరగతి ఉద్యోగులను సైతం 'మీరు' అని పిలవడం ద్వారా ఆయన అంతరంగంలోని 'సమదృష్టి' భావన వెల్లడవుతోంది. ఇది ఆయన నైజం. తన సిబ్బంది కారులో కూర్చోడానికి ఇబ్బంది పడకూడదని, ఒక్కనికే వెనుక సీటంతా ఎందుకని ముందు సీట్లో సర్దుకు కూర్చునే తత్వం




ఆయనది. నూరు శాతం అక్షరాస్యత అనగానే స్ఫురణకు వచ్చే కేరళ రాష్ట్రానికి చెందిన కలెక్టర్ అశోక్‌కుమార్ సౌమ్యుడు. విద్యార్థి జీవితమంతా సాహసంతో గడిపిన ఈ అధికారి పూర్వాశ్రమంలో ముంబాయిలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ సెంటర్ (టి.ఐ.ఎఫ్.ఆర్.)లో ఉద్యోగి. బి.ఇ. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ పూర్తిచేసిన ఈయన ఐ.ఎ.ఎస్. గురించి ఏనాడూ ఆలోచించకపోయినా ఒకరిద్దరి సలహాతో తొలి ప్రయత్నంలో రైల్వేస్‌లోనూ, రెండో ప్రయత్నం 1991లో ఐ.ఎ.ఎస్.కు ఎంపికయ్యారు. త్రిపురలో సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్‌గా పనిచేశారు. ట్రెక్కింగ్, స్కై స్కీయింగ్, కార్ రేస్ వంటి అడ్వంచర్ స్పోర్ట్స్



అంటే ఈయనకు ప్రాణం. టేబుల్ టెన్నిస్‌లో యూనివర్శిటీ ఛాంపియన్. వృత్తిని దైవంగా భావించి ప్రజలకు సేవచేసి వారి మనసుల్లో చిరస్మరణీయంగా మిగిలిపోవాలన్నది ఆయన ఆశ. ఇప్పటివరకు ఉట్నూరు, భద్రాచలం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిప్యూటీ సెక్రటరీ, చిత్తూరు జాయింట్ కలెక్టర్, ఎన్నికల కమిషన్‌లలో పనిచేసి నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎమ్మార్వో కార్యాలయాల కంప్యూటరైజేషన్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. 'ఎలాంటి స్టైల్ లేకుండా నాన్‌స్టాప్‌గా వెళుతోంది జీవితం' అంటున్న అశోక్‌కుమార్ జీవనశైలి ఇది... **-న్యూస్‌టుడే, నిజామాబాద్.**



సాహస క్రీడ ట్రెక్కింగ్‌లో

**పూర్తి పేరు:** గోపాల పిల్లై అశోక్‌కుమార్

**పుట్టిన తేదీ:** 07-02-1964

**స్వస్థలం:** ఎడనాడు (కేరళ)

**విద్య:** బి.టెక్. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ (ప్రాథమిక నుంచి ఉన్నత విద్య త్రివేండ్రమ్) పదోతరగతిలో కేరళలో పదోర్యాంకు, హిందీ సాహిత్యాచార్య(హిందీ మాస్టర్స్ డిగ్రీకి సమానం)

**విద్యార్థి జీవితం:** విద్యార్థినాయకునిగా పని చేయడం.వై.ఎం.సి.ఎ. (యూనివర్శిటీ యూత్ వింగ్) జాతీయ ఛైర్మన్

**కుటుంబం:** భార్య బిందు, డాక్టర్ (ఎం.డి. గైనకాలజీ), కొడుకు గౌరవ్ (కన్నన్)

**కుటుంబ నేపథ్యం:** తండ్రి ప్రభుత్వ ఉద్యోగి(రిటైర్డ్),తల్లి పాఠశాల హెడ్‌మిస్ట్రస్‌గా పని చేసి పదవీ విరమణ చేశారు. సోదరుడు, సోదరి బ్యాంకు ఉద్యోగులు

**వివాహం:** పెద్దలు కుదిర్చిన పెళ్లి

**హాబీలు:** పాత హిందీ పాటలు వినడం

**ఇష్టమైన రంగం:** సైన్స్ అండ్ టెక్నాలజీ. పార్టిసిపేటరీ మేనేజ్‌మెంట్

**ఇష్టమైన క్రీడ:** టేబుల్ టెన్నిస్ (యూనివర్శిటీస్థాయిలోఛాంపియన్)అడ్వంచర్ స్పోర్ట్స్

**ఇష్టమైన క్రీడాకారుడు:** సచిన్ టెండూల్కర్

**ఇష్టమైన వంటకాలు:** కేరళ పురాతన ఆహారం. (గంజి, కొబ్బరి చెట్నీ, పెసరపప్పుతో అన్నం) చికెన్, రోటీ

**ఇష్టమైన దుస్తులు:** సింపుల్ కాటన్‌వస్త్రాలు. కేరళ సంప్రదాయ దుస్తులు, బ్లూకలర్ ఇష్టం

**సినిమాలు:** హిందీ. చిన్నవిగా ఉండాలి. చిత్‌చోర్ నచ్చిన సినిమా. (సినిమాలు చూసి నాలుగేళ్ళు అవుతోంది)

**సంగీతం:** క్లాసికల్

**బలహీనత:** సౌమ్యంగా ఉండడం (టూ సాఫ్ట్). హెల్పింగ్ నేచర్

**ప్లస్‌పాయింట్:** సిన్సియారిటీ.

**ఎదుటి వ్యక్తిలో నచ్చేది:** సింప్లిసిటీ. మనిషిని మనిషిలా చూడడం

**ఎదుటివారిలో నచ్చనిది :** అబద్ధం చెప్పడం

**తీరిక సమయంలో.. :** కొద్ది సమయం దొరికితే టీవీలో ఇంగ్లిష్ సినిమాలు చూడడం.

**కుటుంబ సహకారం:** ఎంతో ఉంది. పరస్పర అవగాహనతో సాగుతున్నాం.

**ఆశయం:** మేక్ పీపుల్ హ్యాపీ. సిన్సియర్, కమిటెడ్, హార్డ్‌వర్కర్ అన్న పేరు ప్రజల్లో సంపాదించడం. వారికి కలకాలం గుర్తుండిపోయేలా పనిచేయడం

**సర్వీసులో మరిచిపోలేని అనుభవం:** భద్రాచలం ఐ.టి.డి.ఎ.పి.ఒ.గా పనిచేసినప్పుడు 330కొండరెడ్డి కుటుంబాలను గుట్టలపై నుంచి తీసుకువచ్చి వారికి 160ఎకరాలు సాగుభూమి, పాఠశాల ఏర్పాటు చేయడం. 'నీమీద నమ్మకం ఉంది' అని కొండరెడ్డిలు అనడం.